క్లుప్తంగా

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు(వీఆర్సీసెంటర్): వైఎస్సార్‌సీపీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్‌రెడ్డి, షేక్ మస్తాన్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మేడే సందర్భంగా రామ్మూర్తినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో విజయసాయిరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు.

సన్మానం



నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఏపీఎస్పీడీసీల్ చీఫ్ జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన కాంద్ర విజయ్‌కుమార్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో ఏపీఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్‌ఈ విజయన్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. విజయ్‌కుమార్‌రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్‌ఈ వెంట ఈఈ రాఘవేంద్ర ఉన్నారు.

వైఎస్సార్‌సీపీకి రజకుల మద్దతు



నెల్లూరు(దర్గామిట్ట): వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని నగరంలోని ఆయన కార్యాలయంలో రజక సంఘం రాష్ట్రాధ్యక్షుడు పాతపాటి అంజిబాబు బుధవారం కలిశారు. రజక సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్సీని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలను అందిస్తూ సామాజిక అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే తమ మద్దతు అని తెలిపారు. రాష్ట్ర రజక విద్యా పరిషత్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీప్రసాద్, జిల్లా యువజన అధ్యక్షుడు పాదిలి మదన్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నెల్లూరు(అర్బన్): జయభారత్ ఆస్పత్రి ప్రాంగణంలో మజ్జిగ చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. డాక్టర్ సీవీ సుబ్రహ్మణ్యం తమ తల్లిదండ్రుల జ్ఞాప కార్థంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటుకు రూ.3 వేలు సాయం అందించినట్లు ఆ ఆస్పత్రి జనరల్ మేనేజర్ గురుప్రసాద్ తెలిపారు. దాతల సహకారంతో గత ఐదేళ్లుగా వేసవిలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దాతలు సహకారం అందించాలనుకుంటే 90003 38882, 89770 44789 నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రాంత సంఘ చాలక్, సింహపురి వైద్యసేవా సమితి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శ్రీహరికుమార్‌రెడ్డి, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద, కిసాన్ సంఘ్ జాతీయ నాయకుడు కుమారస్వామి, విజ్ఞాన భారతి జిల్లా అధ్యక్షుడు ఆర్ఆర్ఎస్ ప్రసాద్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్ పాల్గొన్నారు.

తల్లిపై కుమారుడి దాడి

నెల్లూరు సిటీ: తన పేరుపై ఆస్తి రాయించలేదని తల్లిపై కుమారుడు దాడికి పాల్పడిన ఘటన రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలు..సౌత్‌రాజుపాళెంలో పీ తిరుపతమ్మ నివాసం ఉంటున్నారు. గత నెల 29న తిరుపతమ్మ, పెద్ద కుమారుడు గోపీ మధ్యన ఆస్తికి సంబంధించిన గొడవ జరిగింది. ఈ క్రమంలో కుమారుడు పూల కుండీతో దాడికి పాల్పడడంతో తిరుపతమ్మ తలకు గాయమైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేశారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు

భర్త అదృశ్యంపై భార్య రూరల్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసింది. వివరాలు...రూరల్‌మండలం కందమూరుకు చెందిన ఏ మధు వరికోత యంత్రం పనికి వెళ్తుండేవాడు. అప్పుల ఎక్కువ చేయడంతో ప్రవర్తన మార్చుకోవాలని భార్య మందలించడంతో 2022 నవంబర్ 10వ తేదీ నాడు ఇంటి నుంచి వెళ్లాడు. అప్పటి నుంచి ఇంటికి తిరిగిరాలేదు. దీంతో భార్య రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముస్లిం మైనార్టీలకు అండగా వైఎస్సార్‌సీపీ

- యూనిఫామ్ సివిల్ కోడ్‌పై చంద్రబాబు స్పష్టత ఇవ్వాలి
- టీడీపీకి గుణపాఠం చెప్పడానికి ఏకమవుతున్న ముస్లింలు
- ఖలీల్‌కు మద్దతుగా వైఎస్సార్‌సీపీలో చేరికలు సంతోషకరం
- జిల్లాలో వైఎస్సార్‌సీపీ క్లీన్‌స్వీప్ చేయడం ఖాయం
- నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): ముస్లిం మైనార్టీలకు వైఎస్సార్‌సీపీ అన్ని విధాలా అండగా నిలుస్తోందని ఆ పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 43వ డివిజన్‌కు చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు మీరా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీలు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి రామ్మూర్తినగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో విజయసాయిరెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్‌తో కలిసి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడారు. యూనిఫామ్ సివిల్ కోడ్‌పై స్పష్టత ఇవ్వాలని చంద్రబాబునాయుడుని ఎన్నిసార్లు మీడియా వేదికగా అడిగినా ఇప్పటి వరకు దానిపై స్పష్టత ఇవ్వలేదన్నారు. ఆయనకు సరైన గుణపాఠం చెప్పడానికి ముస్లిం మైనార్టీలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు సరైన గుణపాఠం చెప్పడానికి మైనార్టీలందరూ ఏకమవుతున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ అనుసరిస్తున్న విధి విధానాలను చూసి పార్టీలో పెద్దఎత్తున చేరుతున్నారన్నారు. ఈ చేరికల ప్రభంజనం చూస్తుంటే జిల్లాలో వైఎస్సార్సీపీ క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని స్పష్టమవుతోందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సామాన్య వ్యక్తి అయిన ఖలీల్‌అహ్మద్‌ను నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారని కొనియాడారు. ఖలీల్‌కు మద్దతుగా ముస్లింలు ఏకమై వైఎస్సార్‌సీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు అభివృద్ధికి త్వరలో జరిగే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా ఖలీల్‌అహ్మద్‌ను గెలిపించాలని కోరారు.



పార్టీలో చేరిన కార్మికులతో విజయసాయిరెడ్డి

99శాతం హామీలను నెరవేర్చిన జగనన్న

- ఆదాల హిమబిందు

నెల్లూరు సిటీ: గత ఎన్నికల సమయంలో ప్రకటించిన మేనిఫెస్టోలోని హామీలను సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 99 శాతం అమలు చేశారని వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి కుమార్తె ఆదాల హిమబిందు పేర్కొన్నారు. బుధవారం ఆమె తన తండ్రికి మద్దతుగా రూరల్ నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలతో పాటు మహిళా సాధికారతకు జగనన్న అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. గడప గడపకు సంక్షేమ పథకాలను అందించడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించారని వివరించారు వచ్చే ఐదేళ్లలో ప్రజలకు మరింత సంక్షేమాన్ని అందించేందుకు నవరత్నాల ప్లస్ మేనిఫెస్టోను విడుదల చేశారని తెలిపారు. త్వరలో జరిగే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, రూరల్ ఎమ్మెల్యేగా తన తండ్రిని ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వేలూరు శ్రీధర్‌రెడ్డి, కాకుటూరు లక్ష్మీ సునంద, 17వ డివిజన్ కార్పొరేటర్ పీ సుధాకర్, పాముల రమణయ్య, పాశం శ్రీనివాసులు, ఇంగిరాల రూపేష్, ఉదయ్‌బాస్కర్, డాక్టర్ సునీల్ కుమార్, పాశం తిరుపతి, కే గోపీనాథ్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆదాలను దీవించండి



ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నెల్లూరు సిటీ: రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డిని దీవించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మీరెడ్డి కోరారు. 36వ డివిజన్ పరిధిలోని ఫతేఖాన్‌పేట, పఠాన్‌వీధి, బట్వాడిపాళెం, పెన్నవ్లైన్ ప్రాంతంలో ఏపీఆర్ఆర్మీ ఆధ్వర్యంలో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి వైఎస్సార్‌సీపీ ఎంపీగా విజయసాయిరెడ్డి, రూరల్ ఎమ్మెల్యేగా ఆదాల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్మీ సభ్యులు వైవీరెడ్డి, అనితారెడ్డి, మైనార్టీ నాయకులు అల్లాబక్షు, మాజీ కార్పొరేటర్ రజిని, శ్రీధర్, నరసింహారెడ్డి, ఆదిత్య, జిమ్ వంశీ, షబ్బీర్, ఇస్మాయిల్, రాజమోహన్‌రెడ్డి, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

చిలక జోస్యంలోనూ విజయసాయిరెడ్డిదే గెలుపు

నెల్లూరు(బారకాసు): 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని దాదాపు అన్ని సర్వేలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేణుంబాక విజయసాయిరెడ్డి గెలుపు తథ్యం కానుందన్న విషయాన్ని చిలక జోస్యంలోనూ వెల్లడైంది. నగరంలోని సుబేదారుపేటలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ పార్టీ నాయకుడు గునుకుల కిషోర్ చిలక జోస్యం చెప్పించారు. పంజరంలోని చిలకను బయటకు పిలిపించి జరగబోయే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా ఎవరు గెలుస్తారని అడుగగా ఒక కార్డును తీసింది. అందులో విజయసాయిరెడ్డి బొమ్మ ఉండడం విశేషం.

వైఎస్సార్‌సీపీలో టీడీపీ నాయకుడి చేరిక



శ్రీహరినాయుడును పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆదాల

నెల్లూరు సిటీ: రూరల్ నియోజకవర్గ పరిధిలోని 33వ డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకుడు శ్రీహరినాయుడు తన అనుచరగణంతో బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో మినీబైపాస్‌లోని ఆయన కార్యాలయంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆదాల మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీలో చేరిన ప్రతిఒక్కరికీ పార్టీలో తగిన గౌరవం, సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో మచ్చ శివ, తాడిపత్రి రామ్‌కుమార్ తదితరులు ఉన్నారు. పార్టీ నాయకులు అశోక్‌దాస్, గాలి మోషే, శ్రీనివాసులు, అశోక్‌కుమార్, వెంకటేశ్వర్లు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



మాట్లాడుతున్న ఆర్వో వికాస్‌మర్మత్

నెల్లూరు(బారకాసు): నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను బుధవారం చేపట్టారు. కార్పొరేషన్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ నితిన్‌సింగ్ బదౌరియా సమక్షంలో ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ వికాస్‌మర్మత్ ఈ ప్రక్రియను పూర్తి చేశారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 248 పోలింగ్ కేంద్రాలకు అభ్యర్థులు ఎంచుకున్న సీరియల్ నంబర్ల ఆధారంగా ఈవీఎంలను కేటాయించారు. ఈవీఎంల వివరాల పత్రాలను అభ్యర్థులకు అందజేశారు. హోమ్ ఓటింగ్‌కు సంబంధించిన రూట్ మ్యాప్‌ను అభ్యర్థులకు వివరించారు. అనంతరం పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎన్నికల సంఘం విధి విధానాలను వివరించారు.

ఆరుగురు వలంటీర్ల రాజీనామా



ఆదాలకు మద్దతు తెలుపుతున్న వలంటీర్లు

నెల్లూరు సిటీ: రూరల్ నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్‌లోని 20–1 సచివాలయానికి చెందిన అరుగురు వలంటీర్లు బుధవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. అనంతరం 20వ డివిజన్ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి రావు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డిని మినీబైపాస్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ప్రజలకు సేవ చేసేందుకు వలంటీర్లుగా చేరామని, టీడీపీ తమ విధులను అడ్డుకోవడంతో రాజీనామా చేశామని తెలిపారు. తమకు ప్రజాసేవ చేసే అవకాశాన్ని కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలిచేందుకు వైఎస్సార్‌సీపీలో చేరామని పేర్కొన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థులు విజయసాయిరెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి విజయానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నాయకులు పోతురాజు రమాదేవి, వాకాటి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం



నిరుపేదలకు వస్త్రాలు అందజేస్తున్న బలరామయ్యనాయుడు



విద్యుత్ భవన్ వద్ద పతాక ఆవిష్కరణ



మేడే సభలో మాట్లాడుతున్న కిషోర్‌బాబు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పురమందిరంలోని రీడింగ్ రూంలో మేడే సభను నిర్వహించారు. ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి కిషోర్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 138 ఏళ్ల క్రితం చికాగో కార్మిక వర్గం సాధించుకున్న 8 గంటల పనిదినాలను వెనక్కు తీసుకెళ్లి 12 గంటలు పని దినాలను తీసుకొచ్చేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు .రైతులు, కార్మికుల మౌలిక సమస్యలు పరిష్కరించకుండా దేశంలో కుల, మత తత్వాలను రెచ్చగొట్టేలా చూస్తోందన్నారు. పాలకుల మోసాలపై శ్రమజీవులంతా ఐక్యమై పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. నాయకులు హఫీజుద్దీన్, యానాదయ్య, లక్ష్మీరెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

- విద్యుత్‌భవన్ వద్ద యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణ చేశారు. యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు సూరిబాబు, సుమన్, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

నెల్లూరు(బృందావనం): ప్రపంచ కార్మిక దినోత్సవం, వామపక్ష నేత పుచ్చలపల్లి సుందరయ్య జయంతిని పురస్కరించుకుని కేతా అంకులు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టీవీఎస్ కల్యాణ సదన్ వద్ద పేదలకు వస్త్రాలు, నగదు సాయం అందజేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు కేతా సుబ్బారావు , నలుబోలు బలరామయ్యనాయుడు ,రఘురామిరెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి



మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి, పక్కన ఆదాల ప్రభాకర్‌రెడ్డి, అరుణమ్మ, విజయకుమార్‌రెడ్డి

- సౌత్‌మోపూరులో రూ.26.19 కోట్లతో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు
- వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి

నెల్లూరు సిటీ: సౌత్‌మోపూరులో జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. రూరల్ మండలం సౌత్‌మోపూరులో రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి, డీసీసీబీ మాజీ అధ్యక్షుడు ఆనం విజయకుమార్‌రెడ్డి తదితరులతో కలిసి బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ నెల్లూరును ఒక మోడల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారన్నారు. ఐదేళ్లలో సౌత్‌మోపూరులో రూ.26.19 కోట్లతో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు 2023 నవంబర్‌లో సాగునీటి అవసరాల కోసం కనుపూరు కాలువకు నీరు విడుదల చేశామన్నారు. ఫలితంగా ఈ ప్రాంతంలోని వేలాది మంది రైతులకు ప్రయోజనం కలిగిందన్నారు. నేతన్న నేస్తం పథకంతో స్థానిక నేత కార్మికులు ప్రయోజనం పొందారని చెప్పారు. మొగళ్లపాళెంలో 150 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్లతో విశాలమైన స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడతామని చెప్పారు. 45 ఏళ్ల క్రితం నిర్మించిన బ్రిడ్జికి మరమ్మతులు చేపడుతామని తెలిపారు. బీసీ కాలనీలోని కల్యాణ మండపానికి సంబంధించి ఆగిపోయిన రెండో అంతస్తు నిర్మాణ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి ఏదైనా ఉందంటే అది విద్య మాత్రమే అన్నారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంగ్లిష్ మీడియం చదువులు అందిస్తున్నామని వివరించారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి త్వరలో జరిగే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, రూరల్ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని కోరారు. రూరల్ మండల జేసీఎస్ కన్వీనర్ చేవిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు తుమ్మల కిరణ్‌రెడ్డి, పీ సతీష్‌యాదవ్, వేమిరెడ్డి హంసకుమార్‌రెడ్డి, వేమిరెడ్డి అశోక్‌రెడ్డి, వేమిరెడ్డి ఆనంద్‌రెడ్డి, పుచ్చలపల్లి రాంప్రసాద్‌రెడ్డి, మల్లు సుధాకర్‌రెడ్డి, స్వర్ణ వెంకయ్య, వేమిరెడ్డి హరిశివారెడ్డి, సౌత్‌మోపూర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నేత చేరిక

సౌత్‌మోపూరుకు చెందిన టీడీపీ సీనియర్ నేత మున్నారపు శివయ్య ఆ పార్టీని వీడారు. నెల్లూరు ఎంపీ, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థులు విజయసాయిరెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయనతో పాటు మున్నారపు రాజయ్య, కండే రవి, డేగ శ్రీహరి, మున్నారపు మాల్యాద్రి, మున్నారపు చిన్నబ్బయ్య, ఎస్‌కే నజీర్, కొంగి శివయ్య, చీమల వెంకట రామయ్య, పేరతూరు వెంకయ్య, షేక్ కరిముల్లా పార్టీలో చేరారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి




ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఖలీల్‌అహ్మద్


- వైఎస్సార్‌సీపీ నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్‌అహ్మద్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): వైఎస్సార్‌సీపీ సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆ పార్టీ నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్‌అహ్మద్ కోరారు. బుధవారం ఆయన నుడాచైర్మన్ ముక్కాల ద్వారకానాథ్‌తో కలిసి 5వ డివిజన్ పరిధిలోని నేతాజీనగర్, సత్యనారాయణపురం సెంటర్, వైకుంఠపురం, తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగించారన్నారు. గడప గడపకు సంక్షేమ పథకాలను అందించి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించారన్నారు. ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నగరంలో శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేట్ ఓబిలి రవిచంద్ర, 4వ డివిజన్ ఇన్‌చార్జి పీ వెంకటేశ్వర్లురెడ్డి, 9వ డివిజన్ ఇన్‌చార్జి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయం తథ్యం



54వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న రానాప్రమోద్‌రెడ్డి



13వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నేహారెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): త్వరలో జరిగే ఎన్నికల్లో నెల్లూరు ప్రజలు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తారని, ఇందుకు ప్రచారంలో ప్రజలు ఆదరిస్తున్న తీరే నిదర్శనమని వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 13వ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్ ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, పార్టీ నేతలతో కలిసి బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏ ప్రాంతానికి వెళ్లినా జగనన్న సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి మద్దతు తెలుపుతున్నారన్నారు. తన తండ్రి నెల్లూరు అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టోను రూపొందించారని తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై ఓటేసి ఎంపీగా తన తండ్రి విజయసాయిరెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా ఖలీల్‌అహ్మద్‌ను గెలిపించాలని కోరారు. కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున మాట్లాడుతూ డివిజన్ పరిధిలో రూ.14 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. పార్టీ నేతలు శంకర్‌రెడ్డి, కొండారెడ్డి, సుబ్బారెడ్డి, 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి, మహిళా నేతలు కర్తం జ్యోతి, వెంకటాచలం హిమబిందు, మాధవివర్మ, బెందాళం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను గెలిపించండి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి మరోమారు జగనన్నను ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తనయుడు పర్వతరెడ్డి రానాప్రమోద్‌రెడ్డి కోరారు. జనార్దన్‌రెడ్డి కాలనీలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే ఖలీల్ అహ్మద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. స్థానిక నాయకులు కార్పొరేటర్ సఫియా, ముజీర్, మునీర్, సుధా, అన్వర్, ఖాదర్‌బాషా, మున్నా పాల్గొన్నారు.

ప్రముఖ కాంట్రాక్టర్ జేఎస్‌రెడ్డి కన్నుమూత



జేఎస్‌రెడ్డి (ఫైల్)

నెల్లూరు(బృందావనం): ప్రముఖ కాంట్రాక్టర్ జక్కా శ్రీనివాసులురెడ్డి(జేఎస్‌రెడ్డి) (79) ఆరోగ్య సమస్యలతో బెంగళూరులో బుధవారం కన్నుమూశారు. ఆయన అంతిమయాత్ర బెంగళూరులోని ఇందిరానగర్‌లోని స్వగృహం నుంచి గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా జగదేవిపేటకు చెందిన జక్కా రంగారెడ్డి, కామేశ్వరమ్మ దంపతుల కుమారుడైన జక్కా శ్రీనివాసులురెడ్డి జేఎస్సార్ కన్‌స్ట్రక్షన్ కంపెనీని స్థాపించి ప్రముఖ కాంట్రాక్టర్‌గా ఎదిగారు. జేఎస్‌రెడ్డి ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా విద్య, వైద్య సేవలందించారు. జగదేవిపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నెల్లూరులో టౌన్‌హాల్ పునరుద్ధరణ, కేన్సర్ ఆస్పత్రి, చిల్డ్రన్స్‌పార్కు నిర్మాణం చేపట్టారు. తండ్రి పేరుపై కళాపీఠం స్థాపించి కళారంగానికి సేవలందించారు. ఆయన మృతిపై ప్రపంచ తెలుగు సమాఖ్య నెల్లూరు ప్రాంతీయ అధ్యక్షుడు బలరామయ్యనాయుడు సంతాపం తెలిపారు.